

keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

మంగళవారం, 08 నవంబర్ 2022 పేజీలు : 08

# పోరాటాలకు సిద్ధం కండి

## ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య డిమాండ్.

- రవాణా రంగంలో ప్రత్యామ్నాయ విధానాల సాధనకోసం ఐక్య పోరాటాలకు సిద్ధంకండి
- ప్రజా జీవనంలో మమేకమై పనిచేస్తున్న రవాణారంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.
- మోటారు వాహనాల చట్టాన్ని కార్మికులకు అనుకూలంగా సవరించాలి.
- రవాణా రంగ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.
- ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య డిమాండ్.






**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రవాణారంగం లేకుండా ఈ సమాజాన్ని ఊహించడమే సాధ్యం కాదని, ప్రజాజీవనంలో మమేకమై స్వయం ఉపాధితో రవణా రంగంలో పనిచేస్తున్న కార్మికులందరూ తమ సమస్యల పరిష్కారం కోసం సమరశీల ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని అఖిల భారత రోడ్డు రవాణా కార్మికుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి రావినూతల లక్ష్మయ్య పిలుపు నిచ్చారు. సోమవారం ఉదయం ఖమ్మంలోని మంచి కంటి సమావేశ మందిరం (శ్యామల చక్రవర్తి ప్రాంగణం, సూదగాని లక్ష్మీనారాయణ నగర్)లో తుమ్మ విష్ణువర్ధన్ అధ్యక్షతన ఏర్పాటైన తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేటు ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టి డబ్ల్యూఎఫ్-సిఐటియు) తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలో ఆర్.లక్ష్మయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహాసభల ప్రారంభం సూచకంగా రాష్ట్ర అధ్యక్షులు ఎం.సాయిబాబు యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపానికి హాజరైన ప్రతినిధులు అందరూ నివాళులర్పించారు. జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య మహాసభలో ప్రారంభోపన్యాసం చేస్తూ, కోవిడ్ మహమ్మారి కాలంలో లాక్ డౌన్ పేరుతో అందరూ ఇండ్లకే పరిమిత మైతే ఒక్క రవాణా రంగ కార్మికులు మాత్రమే ప్రాణాలకు తెగించి నిత్యావసర సరుకులు, మందులు అందించడానికి రోడ్డు మీదకు వచ్చి పనిచేశారని అభినందించారు. ఒక్కరోజు రవాణా రంగం స్తంభించి పోతే జరిగిన నష్టమేమిటో పాలక ప్రభుత్వాలు

# జర్నలిస్టులకు అండగా టి.యూ.డబ్ల్యూజే (టి.జే.ఎఫ్)



**కారేపల్లి, కెరటం న్యూస్**

జర్నలిస్టులకు అండగా టి.యూ.డబ్ల్యూజే (టి.జే.ఎఫ్) అండగా ఉంటుందని వైరా నియోజకవర్గ నాయకులు సాక్షి ప్రేమ్ చంద్, టీ న్యూస్ శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కారేపల్లి మండల కేంద్రంలో జర్నలిస్టుల సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో సభ్యత్వ నమోదుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని నియోజకవర్గాల వారీగా ఆయా కేంద్రాల్లో ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. జిల్లా యూనియన్ అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ప్రధాన కార్యదర్శి ఇస్మాయిల్ ఆదేశాల మేరకు జర్నలిస్టులు పెద్ద ఎత్తున యూనియన్ సభ్యత్వాలను స్వీకరించాలని కోరారు. ప్రతి సభ్యుడు రూ. 200 లు చెల్లించాలని సూచించారు. సభ్యత్వ నమోదుకు పూర్తయిన తర్వాత నవంబర్ రెండో వారం నుంచి నియోజకవర్గాల వారీగా కమిటీలు ఎన్నిక ఉంటుందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలు, హక్కులు, సౌకర్యాల కోసం పాటుపడే యూనియన్ ఒక్క టీయూడబ్ల్యూజే మాత్రమే అని వారు పునరుద్ఘాటించారు. భవిష్యత్తులో జర్నలిస్టులకు మరింత మేలు జరగాలంటే టీయూడబ్ల్యూజే యూనియన్ ను బలోపేతం చేయాలని కోరారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా అల్లం నారాయణ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి జర్నలిస్టుల సంక్షేమం కోసం హెల్త్ కార్డులతో పాటు కొత్త అక్రిడేషన్ కార్డులు అందజేశారన్నారు. కరోనా విపత్తు సమయంలో బాధిత జర్నలిస్టులకు సహకారం అందించిన ఘనత తమ సంఘానికే దక్కిందన్నారు. జర్నలిస్టులకు ఎప్పుడు ఏ విధమైన సమస్య ఎదురైనా పరిష్కారం దిశగా పోరాడే పటిమ గల నాయకత్వం జిల్లా కమిటీ లో ఉందన్నారు. కొత్త అక్రిడేషన్ కార్డుల జారీలో జరిగిన జాప్యం పై పోరాడుతున్నామని, ఇండిపెండెంట్ అక్రిడేషన్ కార్డులు త్వరలోనే జర్నలిస్టులకు అందజే సేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు నాయకుల చేతుల మీదుగా సభ్యత్వాలు స్వీకరించారు.

ఈ సమావేశంలో వెలుగు వైరా ఇంచార్జ్ కృష్ణయ్య కారేపల్లి జర్నలిస్టులు పాలిక శ్రీనివాసరావు, వేములపల్లి సత్యనారాయణ, కందుల ప్రసాద్ ఆదేర్ల శంకర్, బయ్యా నాగేశ్వర రావు, జంగా నరేష్, ఆదెర్ల రాధాగోవింద్, రాయల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలకు సిద్ధం కండి



మొదటి పేజీ తరువాయి...

గమనించా లన్నారు. ప్రజలకు కనీస అవసరాలు, భద్రత అందిస్తూ సేవా రంగంలో పనిచేస్తున్న రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రవాణా రంగాన్ని కుదేలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం మోటారు వాహనాల చట్టాన్ని సవరించిందని ఆరోపించారు. స్వయం ఉపాధితో రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులకు పోటీగా కార్పొరేటు సంస్థలైన ఊబర్ వాలా లాంటి సంస్థలను ప్రోత్సహిస్తున్నదని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రతి లీటర్ డీజిల్ మరియు పెట్రోల్ పై ఎనిమిది శాతం ఇన్ఫా స్ట్రక్చర్ పన్ను వసూలు చేస్తూ, మరలా టోల్ గేట్ చార్జీలు వసూలు చేయటం ఏమిటని ప్రశ్నించారు. వీటి గురించి ప్రశ్నిస్తే ప్రభుత్వం దగ్గర సమాధానమే లేదని తెలిపారు.అసంఘటిత రంగంగా ఉన్న రవాణా రంగ కార్మికులకు సరైన వేతనాలు, వారాంతపు సెలవులు, ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ వైద్య సౌకర్యాలు లేవని పేర్కొన్నారు. అందువల్ల రవాణారంగ కార్మికులందరూ సోదర కార్మిక సంఘాలను కలుపుకొని సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రవాణా రంగంలో ప్రత్యామ్నాయ విధానాల సాధన కోసం, ఊబర్ వాలావంటి సంస్థల కు ప్రత్యామ్నాయ విధానాలు అధ్యయనం చేయడం కోసం, మోటార్ వాహనాల చట్టాన్ని కార్మికులకు అనుకూలంగా సవరించడం కోసం కార్మికులు పోరాడాలన్నారు. 2024 లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల అజెండాలో రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికై తమ మేనిఫెస్టోలో పెట్టే విధంగా రవాణా రంగ కార్మికుల పోరాటాలు ఉండాలన్నారు.రవాణా రంగ కార్మికుల్లో చైతన్యం కలిగించి మనోధైర్యం కలిగించే విధంగా పోరాటాలు రూపకల్పన చేయాలని, విప్లవ పోరాటాల గడ్డ ఖమ్మంలో జరుగుతున్న రాష్ట్ర మహాసభలు జయప్రదం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్.వీరయ్య, కళ్యాణం వెంకటేశ్వరరావు, ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి పి. శ్రీకాంత్, రాష్ట్ర నాయకులు వై.విక్రమ్, టి విష్ణు, జె.ఉపేందర్, కల్లూరి మల్లేశం, రవీందర్ రెడ్డి, పాషా, రామచందర్ పాల్గొన్నారు.





## వ్యకాసం రాష్ట్ర మహాసభలను

# జయప్రదం చేయండి



ఖమ్మం టౌన్, నవంబర్07(కెరటం న్యూస్)

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి యర్రా శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఈరోజు ప్రజాసంఘాల ఆఫీసులో ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ మిర్చి కోల్డ్ హమాలీల ముఖ్యుల సమావేశం హెచ్.వీరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ ఖమ్మంలో డిసెంబర్ 5,6,7 తారీఖులలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఘనంగా జరగబో తున్నాయి డిసెంబర్ ఐదో తారీఖున భారీ ప్రదర్శన సర్దార్ పటేల్ స్టేడియంలో లక్ష మందితో బహిరంగ సభ జరుగుతుంది ఈ బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్ ముఖ్యఅతిథిగా వస్తున్నారు. ఈ మహాసభలలో వ్యవసాయ కార్మికుల సమస్యలపై ప్రతినిధుల మహాసభలలో చర్చలు జరు గుతాయి ఐదు ఆరు ఏడు తారీఖులలో భక్త రామదాసు కళాక్షేత్రంలో వెయ్యి మందితో ప్రతినిధుల మహాసభ జరగ బోతుంది. ఈ మహాసభలలో కార్మికులు మొత్తం కూడా పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు భూక్య శ్రీనివాస్, నూకల నాగేశ్వరరావు, రామకృష్ణ, ఆంగోతి లక్ష్మణ్, నల్ల మాస వీరస్వామి, దొబ్బ ముత్తయ్య పాల్గొన్నారు.




## అయ్యప్ప భక్తుల అన్నదానానికి

# ఎంపీ రవిచంద్ర వితరణ



ఖమ్మం బ్యూరో, నవంబర్5, కెరటం న్యూస్

అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో నగరంలోని వీడీవోస్ కాలనీలో నిర్వహిస్తోన్న అన్నప్రసాద వితరణ (అన్నదానం) కు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర భూరి విరాళం అందజేశారు. అన్నదానానికి అవసరమైన పలు నిత్యావసర సరుకులను ఆయన సమకూర్చారు. ఈ సరుకులను శనివారం ఎంపీ రవిచంద్ర తనయుడు వద్దిరాజు నిఖిల్ అయ్యప్ప భక్తుల సమక్షంలో నిర్వాహకులకు అందజేశారు. తొలుత ఆయనకు స్వాములు ఘన స్వాగతం పలికి.. పీఠం లోనికి తోడ్కొని వెళ్లారు. అక్కడ అభిషేకం, పూజలు నిర్వహించి అన్నదానం ప్రారంభించారు. నిఖిల్ స్వయంగా అయ్యప్ప భక్తులకు వడ్డించి.. వారి ఆశీస్సులు స్వీకరించారు. అయ్యప్ప భక్తుల ఆకలి తీర్చడం కోసం పెద్ద మనసుతో అన్నదానానికి అవసరమైన సరుకులు అందజేసిన ఎంపీ రవిచంద్రకు పీఠం నిర్వాహకులు, అయ్యప్ప భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఠం వ్యవస్థాపకులు తాండ్ర రాంప్రసాద్ గురుస్వామి, పగడాల కిషోర్, శీలంశెట్టి జానకిరామ్, గుత్తా శేఖర్, శీలం గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పీ లో 100 కుటుంబాలు చేరిక



ఖమ్మం బ్యూరో, నవంబర్5, కెరటం న్యూస్

బహుజన సమాజ్ పార్టీలో నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామంలో వడ్లమూడి రాజా ఆధ్వర్యంలో 100 కుటుంబాలు బీఎస్పీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డా.అల్లిక వెంకటేశ్వరరావు సమక్షంలో బీఎస్పీలో భారీగా చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బహుజన సమాజ్ పార్టీ గొప్పగా ముందుకు పోతోందన్నారు. మునుగోడు ఉపఎన్నికల్లో బిఎస్పీని గెలవకుండా ఉండే విధంగా అన్ని ఆధిపత్య కుల పార్టీలు పెద్ద ఎత్తున మద్యం, డబ్బులు విచ్చలవిడిగా పంచారని అన్నారు. ఎన్నికల కమిషన్ ఉప ఎన్నికల నిర్వాహణలో పూర్తి స్థాయిలో విఫలం కావడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బహుజన సమాజ్ పార్టీ మరింత పెరిగి అధికారం లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా పాలేరు నియోజకవర్గంలో నీలి జెండా ఎగరేస్తామని బహుజన రాజ్యం సాధిస్తామని దీనికోసం బీసీలు ఎస్సీ ఎస్టీలు బహుజన్ సమాజ్ పార్టీలో భారీగా చేరి బహుజన ఉద్యమాన్ని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు చావాగాని వెంకటనాగప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.వీరస్వామి, నాయకులు వీరబాబు తదితరులు పాల్గొని ప్రసంగించారు. రాజేశ్వరపురం గ్రామానికి చెందిన వడ్లమూడి బాబు, బత్తిని వీరయ్య, బొజ్జ వెంకన్న, వడ్లమూడి వెంకట్రావ్, వడ్లమూడి. మరియమ్మ, నామవరపు, ప్రమీల, బొజ్జ లింగమ్మ, బత్తిని రమాదేవి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఐసి ఏఓఐ నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్ష కార్యదర్శులుగా అరవింద్ బాబు, సోయంజోగారావు ఎన్నిక



**భద్రాచలం నవంబర్ 7, కెరటం న్యూస్**

ఎల్ఐసి ఏఓఐ భద్రాచలం బ్రాంచ్ 6వ మహాసభ గిరిజన అభ్యుదయ భవనం నందు జరిగింది. నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగ, ఊబా అరవింద్ బాబు,ను కార్యదర్శిగా రెండవసారి సోయం జోగారావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. దీంతో పాటు మొత్తం 23 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది, ఈ యొక్క మహాసభలో నూతన అధ్యక్ష కార్యదర్శులు, మాట్లాడుతూ ఎల్ఐసి ని కేంద్ర ప్రభుత్వము మల్హోత్రా కమిటీని నియమించింది. 1994లో కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది, మల్హోత్రా కమిటీ తన నివేదికలో ఎల్ఐసి ని నాలుగు ముక్కలు చేయాలని అలాగే భీమారంగంలో ప్రయివేటు కంపెనీలకు వ్యాపారం చేసుకోవడానికి అనుమతించాలని ప్రైవేట్ బీమా కంపెనీలను నియంత్రించేందుకు ఒక నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయాలని కూడా చెప్పింది. దీనితో భీమా రంగని జాతీయం చేసిన ఉద్దేశం నిర్వర్యం చేయడానికి బాటలు వేసినట్లు అయింది, కాబట్టి ఎల్ఐసి ని కాపాడాలి అంటే పిల్లర్స్ గా ఉన్నటువంటి ఏజెంట్ మిత్రులందరూ కూడా పోరాటానికి సిద్ధం కావాలని లేనియెడల కేంద్ర ప్రభుత్వము ఎల్ఐసిని ఒక మార్కెట్లో సర్కులేగా అమ్మేయటానికి సిద్ధంగా ఉంది, అంతేకాక సామాజిక అభివృద్ధి సామాజిక సేవలు కోసం లక్షల కోట్ల రూపాయలు వేచించింది ప్రభుత్వానికి ఇంత మంచి సంస్థను నీరు గారించడం అంటే ఇది ప్రజలకు వ్యతిరేకమైన ప్రభుత్వమని నూతన కమిటీ అభిప్రాయపడటం జరిగింది ఈ యొక్క ఈ యొక్క నూతన కమిటీలో గౌరవ అధ్యక్షులుగా బండారు శరత్ బాబు, ట్రెజరర్గా పి. సుధాకర్ రెడ్డి చల్ల బాల నరసింహులు కొలగానే రమేష్ పిఎల్ఎన్ శేష్ కుమార్ మోతుకూరి ప్రభాకర్ రావు సిహెచ్ సుబ్బారావు అనంతుల వెంకటేశ్వర్లు ఆఫీస్ బేరర్స్ ఎన్నుకోవడం జరిగింది.



# వైద్య శిబిరం విజయవంతమైన



**దుమ్ముగూడెం నవంబర్ 7 కెరటం న్యూస్:**

శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వికాస తరంగిణి, లయన్స్ క్లబ్ భద్రాచలం, తెలంగాణ రాష్ట్ర ఆయుష్ భద్రాచలం వారి ఆధ్వర్యం లో సోమవారం లక్ష్మి నగరం లో నిర్వహించిన మెగా ఉచిత ఆయుష్ వైద్య శిభిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో హోమియో వైద్య నిపుణులు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది 300 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయుష్, హోమియో, ఆయుర్వేదం వైద్యం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజమ్మ, ఎంపీపీ రేసు లక్ష్మి జెడ్ పి టి సి తెల్లం సీతమ్మ, ఆయుర్వేదిక్ వైద్యులు రాఖేష్, వుషారాని, యునాని వైద్యులు సుధాకర్, ప్రకృతివైద్యులు జ్యోతి తరంగిణి లయన్స్ అధ్యక్షులు కమల రాజశేఖర్, పూర్ణ చందర్ రావ్, సంస్థల బాధ్యులు గట్టు వెంకటాచార్య, రంగా రెడ్డి, జి. నాగేశ్వర రావు, పిలక నాగేందర్ రెడ్డీ రాజ గోపాల చార్యులు,ఆర్ టి సి వెంకటేశ్వర రావు, వర లక్ష్మి, కవిత, ఏగి సూర్య నారాయణ, సత్యాలు, రాజు, హాలీం ఖాన్, నరసింహచారీ, పోస్టల్ రాఘవ రెడ్డి, రమణా రెడ్డి పాల్గొన్నారు.

# సిఐటియు మహాసభలు జయప్రదం చేయండి




**భద్రాచలం కెరటం న్యూస్**

షాప్ ఎంప్లాయిస్‌కి పిఎఫ్ .ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. వ్యాపార సముదాయాల్లో పనిచేసే కార్మికులకు పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.. సిఐటియు భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో షాప్ ఎంప్లాయిస్ యూనియన్ గుమస్తాల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులకు అండగా ఉంటూ కార్మికుల సమస్యల కోసం కృషి చేస్తున్న సిఐటియు జిల్లా మహాసభల భద్రాచలంలో జరుగుతున్న సందర్భంగా 16వ తేదీ జరుగుతున్న కార్మికుల ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలని షాప్ ఎంప్లాయిస్ మొత్తం యూనియన్ ఆధ్వర్యంలో సభల జయప్రదం కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కనీస వేతనాలు తో కూడిన చట్టాన్ని కేరళ తరహాలో తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేయాలని కేంద్రాలలో కనీస సౌకర్యాల కల్పన మహిళా కార్మికులకు భద్రత యజమానిదే బాధ్యత అని, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని .అనారోగ్యంతో బాధ పడుతున్న కార్మికులకు మెడికల్ ఖర్చులు యజమాని భరించాలని ఆయన కోరారు. సొంత ఇల్లు లేని వర్కర్లకు అందరికీ రాష్ట్ర ప్రభుత్వమే డబల్ బెడ్రూమ్ ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వమే ఫ్రీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు శ్రామిక మహిళ పట్టణ కన్వీనర్ పర్లపాటి రేణుక టౌన్ నాయకులు. నాగరాజు జి .లక్ష్మీకాంత్. యూనియన్ నాయకులు నాగిరెడ్డి అబ్బయ్య. నూక సంతోష్ మరియు కార్మికులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# టెలీ మెడిసిన్, ఈ -సంజీవని బృందం పర్యవేక్షణ

**మధిర, నవంబర్ 07, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ తరపున రాష్ట్రటెలీ మెడిసిన్ మరియు ఈ - సంజీవని వైద్య బృందం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో మధిర మండలం వైద్యులు డా. శశిధర్, జిల్లా ఎన్సిడి కో ఆర్డినేటర్ సత్యనారాయణ, పిహెచ్ఎన్ గోలి రమాదేవి, హెచ్ఇఒ యస్ గోవింద్ ,హెచ్వి బి కౌసల్య, హెచ్ఎస్ సుబ్బలక్ష్మి ,హెచ్ఎస్ కొండయ్య, పిహెచ్సి ఆరోగ్య సిబ్బంది



దెందుకూరు పిహెచ్సి పరిధిలో మడుపల్లి ,మహాదేవపురం , దెందుకూరు మరియు మధిర 2 పరిధిలో ఎస్సి కాలనీ పార్క్ వద్ద ఉన్న హెల్త్ సబ్ సెంటర్ లను రాష్ట్ర ఆరోగ్య బృందం డా. రజిని గుప్తా, డిప్యూటీ డియంహెచ్ఓ డా. రాంబాబు, ఈ సంజీవ్ నీ రీజనల్ మేనేజర్ బి వెంకట్, జిల్లా ఎన్సిడి ప్రోగ్రామ్ అధికారి డా. కోటి రత్నం, పిహెచ్సి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. రజని గుప్తా మాట్లాడుతూ టెలీ మెడిసిన్, ఈ - సంజీవనీ టార్గెట్ పైన చూపించిన హెల్త్ సబ్ సెంటర్ లు టార్గెట్ తక్కువ ఎందుకు అవుతున్నది అని పలు విషయాలు ఎఎన్ఎమ్ లు, సూపర్ వైజాగ్ లను,వైద్య అధికారులను అడిగి తెలుసుకొని వెంటనే టార్గెట్ పూర్తి చేయాలి అని వివరించారు.

# అధికారుల అండతోనే గ్రామపంచాయతీలలో అవినీతి

## సీపీఎం మధిర మండల కమిటీ కార్యదర్శి మందా సైదులు

**మధిర, నవంబర్ 07, కెరటం న్యూస్**

మధిర మండలంలోని పలు గ్రామపంచాయతీలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను సిపిఎం బృందం గత కొంతకాలంగా పరిశీలించడం జరిగింది. కొన్ని విస్తీ పోయే నిజాలు తమ దృష్టికి వచ్చాయని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు అన్నారు.చాలామంది సర్పంచులు అభివృద్ధి కార్యక్రమాల కోసం వెచ్చించిన బిల్లులు క్లియర్ కావడం లేదని దీనివల్ల తమపై వడ్డీల భారం పెరుగుతుందని ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయని అంటున్నారని అన్నారు. అభివృద్ధి పనులు పూర్తయిన బిల్లులు కోసం ఎదురుచూపులు తప్పడం లేదని చిన్న చిన్న కారణాలు చూపి బిల్లులు చెల్లింపులు వాయిదాలు పడుతున్నాయని అన్నారు.మండలంలో నాలుగు గ్రామపంచాయతీలలో పనులు పూర్తికాకుండానే పూర్తి బిల్లులు చెల్లింపులు జరుగుతున్నాయని, గతంలో చేసిన పనులకు కూడా కొత్తగా బిల్లులు చెల్లించటం జరుగుతుందని, గ్రామాల్లో చెత్త సేకరణ చేయకుండానే భారీగా డీజిల్ బిల్లులు వెహికల్ మేయింటినెన్స్ బిల్లులు డ్రా అవుతున్నాయని, గ్రామపంచాయతీ కోసం కొనుగోలు చేసే ప్రతి వస్తువులోను నాణ్యత ధరలు కంటే పర్సంటేజీలే ముఖ్యంగా వ్యవహారం నడుస్తున్నాయని,పంచాయతీ పాలకవర్గ తీర్మానాలు కంటే మండల అధికారుల అవినీతి దాహమే, ముఖ్యంగా మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు నడుస్తున్నాయి అని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పేద ప్రజల కంటే అధికారుల అవినీతి పథకంగా మారిందనీ,తమ దగ్గర ఉన్న సమాచారంతో అధికారుల అవినీతిపై ప్రజల సహకారంతో దశల వారి పోరాటం చేస్తామని, అధికారుల అవినీతిని ఎండగట్టి గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం జిల్లా కలెక్టర్ ని సిపిఎం బృందం కలవనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మద్దాల ప్రభాకర్, నాయుడు శ్రీరాములు ,చేగొండి వీరయ్య పాల్గొన్నారు.

# సీఐటీయూ బహిరంగ సభను జయప్రదం చేయండి

## సిఐటియు జిల్లా నాయకులు కె బ్రహ్మాచారి



**దుమ్ముగూడెం నవంబర్ 7 కెరటం న్యూస్**

నవంబర్ 16వ తేదీన భద్రాచలం పట్టణంలో జరిగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిఐటియు మూడవమసభల కు భారీ గా కార్మికులు తరలివచ్చి జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె బ్రహ్మాచారి కోశాధికారి జి పద్మ పిలుపునిచ్చారు. సోమవారం ములకపాడు యలమంచి సీతారామయ్య భవన్ లో దుమ్ముగూడెం మండల మహాసభ పూసం రత్నావళి అధ్యక్షతన జరిగింది. మహాసభ సందర్భంగా పట్టణంలో భారీ కార్మిక ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర సరుకుల ధరలను విపరీతంగా పెంచుతున్నాయని జిఎస్టి పేరుతో పన్నుల భారం రోజురోజుకీ పెరుగుతుందని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల సంపాదించే ఆదాయంలో 60 శాతం పైగా విద్య, వైద్యం కోసమే ఖర్చవుతుందని పేర్కొన్నారు. ప్రజలకు కార్మికులకు నాణ్యమైన విద్య వైద్యాన్ని ఉచితంగా అందించాలి డిమాండ్ చేశారు. విద్య, వైద్యాన్ని ప ప్రైవేటీకరణ ఫలితంగా ప్రజలకు ఆర్థిక భారం పెరిగిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించటం బలహీనపరచటం ద్వారా పౌర సేవలను కార్మికులకు సామాన్య ప్రజానీకానికి దూరం చేస్తున్నారని విమర్శించారు. గ్రామపంచాయతీ రంగంలో మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ, ఆటో తదితర అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చింది జిల్లాలో నూతన పరిశ్రమల ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు.మహాసభలో సిఐటియు మండల కన్వీనర్ కొరసా చిలకమ్మ జిల్లా కమిటీ సభ్యుడు హీరాలాల్, వివిధ రంగాల నాయకులు రమణ కృష్ణవేణి నరేష్ సమ్మక్క భాగ్య సరస్వతి మంగయ్య వసంతరావు వీరభద్రం నాగమణి కనక రేవతి భవాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన జడ్పీ చైర్మన్

**మధిర కెరటం న్యూస్**

మధిర మండలంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు సోమవారం పర్యటించారు. దీని లోని భాగంగా ముందుగా దెందుకూరు పీహెచ్సీ ను తనిఖీని నిర్వహించి అక్కడ ఉన్న వసతులు, పలు సమస్యలు గురించి డాక్టర్ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తొండలగోపవరం, తొర్లపాడు గ్రామాల్లో పర్యటించి పలు కుటుంబాల వారిని పరామర్శించడం తో పాటుగా పలువురిని ఆత్మీయంగా పలకరించారు. ముందుగా తొండలగోపవరం గ్రామంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చిప్పగిరి ప్రసాద్ ఇంటికి వెళ్లి అక్కడ ఉన్న పెద్దలను , పార్టీ కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం తొర్లపాడు గ్రామానికి చేరుకొని గ్రామ సర్పంచ్ సింగం శిరీష ఇంటికి వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న వారి మామయ్యను పలకరించి పరామర్శించి, పార్టీ శ్రేణులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు చిత్తారు నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, మండల పార్టీ కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, నాయకులు ఉమామహేశ్వర రెడ్డి, సింగం రామిరెడ్డి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎద్దుల బల ప్రదర్శన పోటీల బహుమతి ప్రధానం



**నేలకొండపల్లి, నవంబర్ 07, కెరటం న్యూస్**

కార్తీక పౌర్ణమి పండుగ సందర్భంగా మండలంలోని రాజేశ్వరపురం గ్రామంలో గత మూడు రోజులుగా జరుగుతున్న జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎద్దుల బలపదర్శన పోటీలు సోమవారం ముగిసాయి. ఈ పోటీలలో ప్రకాశం జిల్లాలోని కురిచేడు కాటం వారిపల్లె గ్రామంలోని కాటం పెద్దిరెడ్డికి చెందిన ఎద్దుల జత ప్రథమ బహుమతిని (40000 రూపాయలు) గెలుచుకోగా ద్వితీయ బహుమతిని (30 వేల రూపాయలు) గుంటూరు జిల్లా ప్రత్తిపాడుకు చెందిన పమిడి అంజయ్య చౌదరి ఎద్దుల జత గెలుచుకున్నాయి, తృతీయ బహుమతిని (20వేల రూపాయలు) ప్రకాశంజిల్లా ముద్దిరాల ముప్పాళ్ళకు చెందిన పుచ్చకాయల శేషాద్రి చౌదరి ఎద్దుల జత, నాలుగో బహుమతిని (15వేల రూపాయలు) ఉయ్యూరు పెద్ద ఓగిరాలకు చెందిన బొమ్మ రెడ్డి రవికాంత్ రెడ్డి ఎద్దుల జత, ఐదో బహుమతిని (పదివేల రూపాయలు) సూర్యపేట జిల్లా హుజూర్నగర్ కు చెందిన సుంకి నరేంద్ర రెడ్డి ఎద్దుల జత, ఆరవ బహుమతిని (ఎనిమిది వేల రూపాయలు) పల్నాడు జిల్లా మాచర్ల రాయవరంకు చెందిన వెలుదండి బాల శంకర్ ఎద్దుల జత, ఏడవ బహుమతిని (6000 రూపాయలు) ప్రకాశం జిల్లా దర్శికు చెందిన గానుగపంట రాజశేఖర్ రెడ్డి ఎద్దుల జత గెలుచుకున్నాయి. పోటీలలో విజేతలైన వారికి ఎంపీపీ వజ్జా రమ్య బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా రాజేశ్వరపురం గ్రామస్తులు ఎద్దుల పోటీలను ప్రత్యేక నిర్వహించడం అభినందనీయమన్నారు. అనేక వ్యయ ప్రయాసల కోర్చి సుధూర ప్రాంతాల నుండి పోటీదారులు రావడం ఎద్దుల బల ప్రదర్శన పోటీల పట్ల వారికి ఉన్న ఆసక్తికి అద్దం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీటీసీ జటగి చంద్రమ్మ, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, ఎస్సై జి స్రవంతి, సిడిసి చైర్మన్ నెల్లూరి లీల ప్రసాద్, సొసైటీ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి, కోటి సైదారెడ్డి, వజ్జ శ్రీనివాసరావు, నిర్వాహకులు జటంగి వెంకటేశ్వర్లు, రాసాల కనకయ్య, దండా రంగయ్య, బోనగిరి కిరణ్, రాసాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

ఆయిల్ పామ్ సాగు రైతు లబ్దిదారులను క్షేత్రస్థాయిలో గుర్తించి, సాగుకు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టరేటులోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యానవన, డ్రిప్ కంపెనీల ప్రతినిధులతో ఆయిల్ పామ్ సాగుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు కార్యాచరణకు జిల్లాలో మొత్తం 12100 ఎకరాల లక్ష్యానికి గాను ఇప్పటి వరకు 719 మంది రైతుల ద్వారా 3385.26 ఎకరాలను గుర్తించడం జరిగిందని అన్నారు. ఈ నెల చివరి లోగా లబ్ధిదారులను గుర్తించాలని, ఇందుకోసం వ్యవసాయ విస్తరణ అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తూ రైతులకు అర్ధమయ్యే విధంగా ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కలిగించి ముందుకు వచ్చే విధంగా చూడాలని, వారి నుండి దరఖాస్తులు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం వరి కోతలు దాదాపు అన్ని చోట్ల పూర్తవుతున్నందున సంప్రదాయ సాగు నుండి అధిక ఆదాయం అందించే ఆయిల్ పామ్ పంట సాగు దిశగా రైతులను మళ్లించేందుకు ఇది మంచి తరుణమని, రైతు వేదికల ద్వారా రైతులను సమావేశపరచి ఆయిల్ పామ్ సాగు విధానాలు, పంట దిగుబడి, వచ్చే లాభాలను విశదీకరించాలని, ఆయిల్ పామ్ సాగు కోసం అందించే సబ్సిడీలను వివరించాలని ఆయన అన్నారు. 193 రూపాయల విలువ గల ఆయిల్ పామ్ మొక్కను సబ్సిడీపై రైతుకు 20 రూపాయలకు అందించడం జరుగుతుందని, తోటల నిర్వహణకు మొదటి నాలుగు సంవత్సరాలకు గాను హెక్టారుకు రూ.5250 సంవత్సరానికి రాయితీ ఇవ్వడం జరుగుతుందని, అంతర పంటల సాగుకై మొదటి నాలుగు సంవత్సరాలకు గాను హెక్టారుకు రూ.5250 చొప్పున సంవత్సరానికి రాయితీ ఇవ్వడం జరుగుతుందని, డ్రిప్ ఇరిగేషన్ సంబంధించి 80 శాతం నుంది 100 శాతం వరకు రాయితీ అందించబడుతుందనే విషయాలను క్షేత్రస్థాయిలో రైతులకు వివరించాలని, ఆయిల్ పామ్ సాగుకు సమాయత్తం చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూయ, ఏడిఏ సరిత, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, ఉద్యానవన అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, డ్రిప్ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చీడపీడల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**నేలకొండపల్లి, నవంబర్ 07, కెరటం న్యూస్**

ప్రస్తుత వరిలో వస్తున్న చీడపీడల నివారణకు రైతులు సకాలంలో స్పందించి సరైన సస్య రక్షణ చర్యలు చేపట్టి పంటలు కాపాడుకోవాలని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడిఏ) ఎస్ విజయచంద్ర సూచించారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు సాగుచేసిన వరి పొలాలను ఆయన పరిశీలించారు. వరి పంట ప్రస్తుతం కంకి పాలు పోసుకునే దశలో ఉందన్నారు. ఈ దశలో కొన్ని రకాల తెగుళ్లు ఆశించి పంటకు తీవ్ర నష్టం కలిగించే ప్రమాదం ఉందన్నారు. మానిపండు తెగులు, కంకినల్లి తెగులు ఆశించడం ద్వారా గింజలపై నల్లటి మచ్చలు ఏర్పడడం, గింజలు తాలుగా మారడం, సాయంత్రం వేళల్లో పొలంలో కంపు వాసన లక్షణాలు కనిపిస్తాయన్నారు. ఈ తెగుళ్ళని ముందస్తుగానే గమనించి అవసరమైన మందులను పిచికారి చేయడం ద్వారా పంటలను కాపాడుకోవచ్చు అన్నారు. తెగుళ్లు ఉధృతం అయితే ఎన్ని మందులు పిచికారి చేసిన ఎటువంటి ప్రయోజనం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్వీకే నారాయణరావు, ఏఈఓ అవినాష్, రైతులు రాయపాటి శ్రీను, దండ రాధాకృష్ణ పాల్గొన్నారు.

